దహెగాం : ఒడ్డుగూడలో నీట మునిగిన వరి పొలాలు

బెల్లంపల్లి : గుంత పడింది జాగ్రత్తగా వెళ్లాలని సూచిస్తున్న పిల్లలు

సిర్పూర్(టీ) : పెన్‌గంగ బ్యాక్ వాటర్‌తో మునిగిన హుడ్కులీ లోలెవల్ వంతెన

తిర్యాణి : పూర్తిస్థాయిలో నిండిన చెలిమెలవాగు ప్రాజెక్టు

జన్నారం మండల కేంద్రంలో ఇళ్ల ఆవరణలో చేరిన వరదనీరు

వదలని వాన .. పోటెత్తిన వరద

- రెండు రోజులుగా కురుస్తున్న వర్షం
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు
- గోదావరి, పెన్‌గంగ ఉగ్రరూపం
- లోతట్టు ప్రాంతాలకు వరద

మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. గోదావరి, పెన్‌గంగ ఉగ్రరూపం దాల్చాయి. ఎల్లంపల్లి, కుమ్రం భీం, వట్టివాగు ప్రాజెక్టుల గేట్లను ఎత్తారు. పెద్దఎత్తున నీరు దిగువకు పరుగులుపెడుతున్నది. లోతట్టు ప్రాంతాల్లోకి వరద చేరింది. పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు పర్యటించారు.

మంచిర్యాలటౌన్, సెప్టెంబర్ 2 : ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని వదలడంతో గోదావరి నిండుగా ప్రవహిస్తున్నది. పుష్కరఘాట్ ప్లాట్ ఫాంలు మునిగిపోయాయి. దీంతోపాటు రాళ్లవాగు ప్రవాహం కూడా పెరిగింది. రంగంపేట కాజ్‌వే పైనుంచి నీరు ప్రవహించింది. దీంతో ఎన్టీఆర్‌నగర్ లోకి వరదనీరు వచ్చిచేరింది. నాలుగు ఇళ్లలోకి నీరు వచ్చింది. ఆ కుటుంబాలను భవన నిర్మాణ సంఘం భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. ముందస్తు చర్యల్లో భాగంగా రాళ్ల వాగు సమీప కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఎన్టీఆర్‌నగర్, రాంనగర్, పద్మశాలీకాలనీ ప్రాంతాల ప్రజలు వరద లపై ఆందోళన చెందుతున్నారు. ప్రభావిత ప్రాంతా లను ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పరిశీలించారు.

సీసీసీ నస్పూర్, సెప్టెంబర్ 2 : నస్పూర్ మున్సి పాలిటీ పరిధి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పర్యటించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీని వాడల్లో తిరిగారు. ప్రజల సమస్యలను అడిగితెలుసుకున్నారు. మున్సి పల్ చైర్మన్ సుర్కిళ్ల వేణు, కౌన్సిలర్లు, అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జన్నారం, సెప్టెంబర్ 2 : పొనకల్ పంచాయతీప రిధి శ్రీలంక కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు పై నుంచి వ రద ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు పండుతన్నా రు. ధర్మారం రోడ్డులో భారీ వర్షానికి ఇళ్ల చుట్టూ నీ రు నిలిచింది. రోటిగూడకు వె ళ్లే ప్రధాన రోడ్డు కల్వ ర్టుపై నుంచి వరద ప్రవాహంతో కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి. పొనకల్‌లోని వాగు ఒడ్డున ఉన్న బుడగజంగాల కాలనీ ప్రజలను ఎంపీ డీవో శశికళ కలిసి, అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. తపాలాపూర్, రోటిగూడ గ్రామాల్లో ప్రాతాల ను పరిశీలించారు. తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎస్ఐ రాజవర్ధన్, ఎంపీవో జలేందర్, కార్యదర్శులు రాహుల్, అర్ఐ బానుచందర్ ఉన్నారు. బుడుగజం గాల కాలనీ బాధితులకు మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మాజీ కోఆ ప్షన్ మున్వర్‌అలీఖాన్, మధుసూదన్‌రావు, రాజ్‌కు మార్, ఐద్వా నాయకురాలు విజయ ఉన్నారు.

చెన్నూర్, సెప్టెంబర్ 2 : చెన్నూర్ పట్టణం 7వ వార్డులోని వడ్డెపల్లి కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టు తెగి పోయింది. కాలనీవాసుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది తలెత్తింది. మున్సిపల్ అధికారులు మర మ్మతులు చేయించారు.ప ట్టణం సమీపంలోని గోదా వరి ఉధృతంగా ప్రహిస్తున్నది.

భీమారం, సెప్టెంబర్ 2 : గొల్లవాగు నిండుకుం డలా మారింది. మత్తడి దుంకింది. నాలుగు నెలల క్రితం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఆలసత్వంతో సుద్దాల వాగుకు నీరు విడుదల చేయడంతో సాగు నీరు వృథాగాపోయి, డెడ్ స్టోరేజీకి చేరింది. మండల రైతులతో పాటు, చెన్నూర్ ఆయకట్టు రైతులు సాగుకు నీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురికా వాల్సి వచ్చింది. ఇప్పుడు నిండు కుండలా మార డంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గొల్ల వాగు కిందల సహజ సిద్ధంగా ఏర్పడిన వాటర్‌ఫాల్స్ చూపరులను ఆకట్టుకుంటున్నది. ప్రాజెక్టుతోపాటు, నర్సింగాపూర్, బూర్గుపల్లి మధ్యలో లోలెవల్ వంతె నను డీటీ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్‌తో కలిసి తహసీల్దార్ సదానందం పరిశీలించారు.

తాండూర్, సెప్టెంబర్ 2 : మండలంలో కంది, పత్తి, వరి పంటలు పాక్షికంగా నీట మునిగాయి. అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోయ పల్లిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో డ్రైనేజీ నిర్మాణం లేక వర్షాలకు ఇళ్లలోకి నీరు వచ్చింది. ఎంపీడీవో శ్రీని వాస్, డిప్యూటీ తహసీల్దార్ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఆర్ఐ అంజన్‌కుమార్ గ్రామాన్ని సందర్శించారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, సెప్టెంబర్ 2 : అడ, వట్టివాగు ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతు న్నది. అడ ప్రాజెక్ట్ ఐదు గేట్ల (3,4,5,6,7)ను 2 మీటర్లు ఎత్తి 14,860 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. వట్టి వాగు ప్రాజెక్ట్‌లో 7,150 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, 2, 5 నంబర్ గేట్లను 1.60 మీటర్లు, 3,4 గేట్ల ను. 2.0 మీటర్లు ఎత్తి 13,140 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులు తున్నారు. అప్పపల్లి గ్రామానికి వెళ్లే దారిలో వాగు ఆదివారం రాత్రి నుంచి ఒప్పొంగిం ది. తాత్కాలిక వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

తిర్యాణి, సెప్టెంబర్ 2 : మండలంలోని చెలిమెల వాగు ప్రాజెక్టు, డోల్పులవాగు ప్రాజెక్టు పూర్తిగా నిండింది. మత్తడి దుంకుతున్నాయి. గుండాల, చింతలమాధర జలపాతాలు పెద్ద ఎత్తున జలసవ్వ డితో ఉప్పొంగాయి. రెండు రోజులపాటు సందర్శ నను నిలిపివేసినట్లు ఈటీసీ చైర్మన్ తుంరం గోపాల్ తెలిపారు. కౌతగాం, గుండాల, మంగీ, గోపెర, మొర్రిగూడ, అలీగూడ, లోహ తదితర గ్రామాల్లోని మట్టి రోడ్లన్నీ బురదమయంగా మారాయి.

వాంకిడి, సెప్టెంబర్ 2 : మండల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని తహసీల్దార్ రియాజ్ అలీ ఒక ప్రక టనలో తెలిపారు. వాగులు వంకలు, చెరువులకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. టోల్ ఫ్రీ 94924 81143, 63056 69406 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

దహెగాం, సెప్టెంబర్ 2 : కుమ్రం భీం, వట్టివాగు ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో పెద్దవాగుకు భారీగా వరద వచ్చింది. బ్యాక్‌వాటర్‌తో దహెగాం, కమ్మర్ పల్లి, లగ్గాం, చౌక, ఎడ్డుగూడ, చిన్నరాస్పల్లి, గెర్రె, గిరివెల్లి, ఖర్జీ తదితర పంచాయతీల్లో వరి, పత్తి, మిరప పంటలు నీట మునిగాయి.

సిర్పూర్(టీ), సెప్టెంబర్ 2 : సిర్పూర్(టీ) మండ లం మీదుగా పెన్‌గంగా ఉధృతంగా ప్రవహిస్తున్నది. పరివాహక మాకిడి, జక్కాపూర్, నవేగాం, వెంకట్రా వ్‌పేట్, పారిగాం, లోనవెల్లి గ్రామాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ కమలాకర్ సూచించారు. కాగా, వెంకట్రావ్‌పేట్–పోడ్సా అంతర్రాష్ట్ర వంతెనపై నుంచి రాకపోకలను అధికారులు నిలిపివేశారు. హుడ్కులీలో లెవల్ వంతె నపై పెన్‌గంగా బ్యాక్ వాటర్ నిలిచి హుడ్కులీ, జాక్కా పూర్, మాకిడి గ్రామాలతో పాటు మహరాష్ట్రకు రాక పోకలను అధికారులు నిలిపివేశారు.

పెంచికల్‌పేట్, సెప్టెంబర్ 2 : పెంచికల్‌పేట్ మం డలం కమ్మర్ గాం, నందిగాం, జిల్లెడ, మొర్లిగూడకు రాకపోకలు నిలిచిపోయాయి. కమ్మర్‌గాం–గుండె పెల్లి మధ్య వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. ఓ వైపు ప్రాణ హిత, మరోవైపు పెద్దవాగు ఉధృతితో పరీవాహక ప్రాంతాల పంట చేలు నీట మునిగిపోయాయి.

జైపూర్, సెప్టెంబర్ 2 : జైపూర్ మండలం ఇందారం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఎల్లంపల్లి గేట్లు ఎత్తడంతో మండలంలోని గోదావరి తీరాన గల వేలాల, శివ్వారం, కిష్టాపూర్, పౌనూర్ గ్రామాల్లో గల పత్తి చేలు నీట మునిగాయి. ఉన్నతా ధికారుల ఆదేశాలతో తహసీల్దార్ వనజారెడ్డి, ఎస్ఐ శ్రీధర్ తమ సిబ్బందితో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. టేకుమట్లలో రెండు ఇళ్లు పూర్తిగా, శెట్‌పల్లిలో పాక్షికంగా కూలినట్లు తెలిపారు.

కోటపల్లి, సెప్టెంబర్ 2 : కోటపల్లి మండలం నక్క లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో లోతొర్రె ఉప్పొంగగా, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికా రులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎల్లం పల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తడం వల్ల గోదావరి, ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణహిత ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

దండేపల్లి, సెప్టెంబర్ 2 : దండేపల్లి మండలం గూడెం వద్ద గోదావరి ఉధృతిని స్థానిక నాయకులతో కలిసి రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కోఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి పరిశీలించారు. ఆయన వెంట తోట మోహన్, కంది సతీష్, వనపర్తి రవి తదితరులున్నారు. ద్వారక గ్రామానికి చెందిన మునిమడుగుల సతీశ్.. పొలాల అమావాస్య సంద ర్భంగా ఎద్దుకు స్నానం చేయించేందుకు గోదావరి సమీపంలోని వాగుకు తీసుకెళ్లాడు. ఉధృతి పెరగ డంతో ఎద్దు ప్రవాహంలో కొట్టుకుపోయింది. పండు గపూట రైతు కుటుంబంలో విషాదం నెలకొంది.

బెల్లంపల్లి, సెప్టెంబర్ 2 : బెల్లంపల్లి పట్టణంలోని కాల్‌టెక్స్ పై ఓవర్ బ్రిడ్జి కింద ముంపునకు గురవు తున్న రైల్వే క్వారర్లు, తోతట్టు ప్రాంతాల ఇళ్లను ఆర్డీవో హరిప్రసాద్ పరిశీలించారు. తొలగింపునకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు, రైల్వే అధికారులకు సూచించారు. తహసీల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ఉన్నారు. స్టేషన్ రోడ్డు కాలనీలో ఐదు సింగరేణి క్వార్టర్లలోకి వర్షపు నీరు చేరింది. అశోక్‌న గర్, హన్మాన్ బస్తీకి మధ్య రామ్‌నగర్ అండర్ బ్రిడ్జి ఉప్పొంగింది. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి అల యానికి వెళ్లే దారిలో రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. కన్నాల గ్రామానికి చెందిన పిల్లలు గుంతను గమ నించి, వాహనాదారులకు చెప్పడం వారి సామాజిక బాధ్యతకు అద్దంపడుతున్నది. విషయం తెలుసు కున్న సంబంధిత పంచాయతీ అధికారులు గుంతను వెంటనే సిమెంట్, కంకరతో పూడ్చి వేశారు.

వేమనపల్లి, సెప్టెంబర్ 2 : వేమనపల్లి సరిహద్దు ప్రాణహిత ఉప్పొంగింది. పుష్కరఘాట్ మునిగిపో యింది. కాళేశ్వరం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవ హిస్తుండడంతో ప్రాణహిత బ్యాక్ వాటర్‌తో లోతట్టు ప్రాంతాలకు నీరు చేరే అవకాశం ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రమేశ్ సూచించారు.

పౌష్టికాహారం అందించాలి

పెంచికల్ పేట్, సెప్టెంబర్ 2 : అంగన్‌వాడీలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. పోతేపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సో మవారం తనిఖీ చేశారు. ముందు గా పిల్లల హాజరు శాతం, గర్భిణులు, బాలింతల సంఖ్యను సూపర్‌వైజర్ హసీనాను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులను పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. జీపీ ఓటర్ లిస్ట్ జాబితా పకడ్బందీగా నిర్వ హించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో తీసుకుం టున్న జాగ్రత్తలపై ఎంపీడీవో ఆల్బర్ట్‌ను అడిగి తెలుసుకు న్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చూసుకోవా లన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, ఏపీఎం కోనయ్య, ఏపీవో సతీశ్, ఐటీడీఏ ఏఈ భద్రుద్దీన్, మాజీ సర్పంచ్ చంద్ర మౌళి, కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి.. 8 మందిపై కేసు

చింతలమానేపల్లి, సెప్టెంబర్ 2 : ఆడేపల్లిలో కోడి పందేలు ఆడుతున్నారన్న సమచారంతో ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో దా డులు నిర్వహించారు. కొడిపె శంకర్, బండి గంగారాం, బెమ్మి డి గంగారాం, యటకారి రాములు, టేకం మల్లేశ్, గట్ల హార్జ య్య, శబ్బని మొండి, అన్నం శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. వీరి నుంచి ఐదు కోడి పుంజులతో పాటు ఐదు కత్తులు, రూ.2120 స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

పారుపల్లి వైన్‌షాప్‌లో చోరి

కోటపల్లి, సెప్టెంబర్ 2 : పారుపల్లిలోని వైన్‌షాప్‌లో ఆదివా రం రాత్రి చోరీ జరిగింది. షాప్‌ను మూసి సిబ్బంది వెళ్లిపోయిన తర్వాత ఆటోలో వచ్చిన దొంగలు వెనుకాల డోర్ పగలగొట్టి, లోపలికి ప్రవేశించించారు. మద్యంతో పాటు, రూ.2లక్షలు, షాప్‌లో ఉన్న సీసీ కెమెరాల సామగ్రిని కూడా ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న కోటపల్లి ఎస్ఐ రాజేందర్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోలీస్ క్లూస్ టీం కూడా వైన్ షాప్‌ను సందర్శించి, ఆధారాలు తీసుకున్నారు.

ఆవుల ఆక్రమ రవాణా అడ్డగింత

చింతలమానేపల్లి, సెప్టెంబర్ 2 : ఆవులను అక్రమంగా ర వాణా చేస్తున్న ఓ బొలెరో వాహనాన్ని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని అప్పపల్లి నుంచి చింతలమా నేపల్లి మీదుగా డోర్పల్లి, కొమ్ముగూడకు అనుమతి లేకుండా తరలిస్తుండగా, పట్టుకున్నట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి, సందీప్, సోమ, ముంజంకర్ సంతో ష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఇద్దరి బైండోవర్

మందమర్రి రూరల్, సెప్టెంబర్ 2 : గుడుంబా విక్రయి స్తున్న పొన్నారం గ్రామానికి చెందిన తోట చంద్రయ్య, పులి మడుగు గ్రామానికి కులుసోత్ చంద్రి, ఈస్లావత్ లలితను అదుపులోకి తీసుకొని సోమవారం తహసీల్ కారాయల యంలో బైండోవర్ చేసినటుల ఎక్సైజ్ శాఖ ఎస్ఐ శారద తెలి పారు. మండలంలో గుడుంబా విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టరీత్యా కేసులు తప్పవని హెచ్చరించారు.

రిజర్వేషన్ కల్పించాలి

లక్షెట్టిపేట,సెప్టెంబర్ 2 : చట్టసభలో బీసీలకు 40 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం నాయకుడు హనుమాండ్ల శంకర్ సోమవారం పాత బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దీక్ష చేపట్టాడు. పోలీ సులు శంకర్‌ను స్టేషన్ తరలించారు. బీసీ సంఘాల నాయ కులు పోలీస్ స్టేషన్‌లో శంకర్‌కు సంఘీభావం తెలిపారు.

108లో ప్రసవం

కోటపల్లి, సెప్టెంబర్ 2 : కోటపల్లి మండలం సూపాక గ్రామానికి చెందిన చెన్నూరి శృతి సోమవారం 108 అంబులె న్స్‌లో ప్రసవించింది. శృతికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. శృతిని కోటపల్లి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్తుండగా, జనగామ చేరు కోగానే నొప్పులు తీవ్రమయ్యాయి. వాహనం అక్కడే నిలిపి, ఈఎంటీ షహబాజ్, పైలట్ సతీశ్ ప్రసవం జరిపించారు. పండండి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. వారిని ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ప్రోగాం మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల జిల్లా కార్యనిర్వహణ అధికారి సంపత్ అభినందించారు.

'సేవలో ఎల్ఐసీ అగ్రగామి'

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 2 : దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రజలకు విశిష్ట సేవలతో భారతీయ జీవిత బీమా సంస్థ అగ్రగామిగా నిలిచిందని ఐడీబీఐ బ్యాంక్ హెడ్ కే రాఘ వేంద్రరావు పేర్కొన్నారు. ఎల్ఐసీ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాలలో జరిగిన 68వ బీమా వారోత్సవాల ప్రారంభ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మంచిర్యాల చీఫ్ మేనేజర్ వీ విశ్వేశ్వర్, మంచిర్యాల బ్రాంచ్ అసిస్టెంట్ డివిజ నల్ మేనేజర్ సత్యప్రసాద్, అనిత, బ్రాంచ్ మేనేజర్ నందిగాం శ్రీనివాస రావు, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ గోపతి మల్లేశ్, ఏజెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్ట్

మంచిర్యాల అర్బన్, సెప్టెంబర్ 2 : గంజాయితో పట్టుబ డిన కేసులో మంచిర్యాల మారుతీనగర్‌కు చెందిన గోలివాడ సాయితేజ, మారుపల్లి సుకుమార్‌ను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ సోమవారం తెలిపారు. మంచిర్యాల గ్రీన్‌సిటీ సమీపంలో ఎస్ఐ సనత్‌కుమార్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా, చూసి పారిపోయేందుకు ప్రయత్నించారని పేర్కొ న్నారు. వారిని పట్టుకొని విచారించగా 35 గంజాయి ప్యాకెట్లు (84 గ్రాములు) లభించినట్లు తెలిపారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

కాసిపేట, సెప్టెంబర్ 2 : వైద్యాధికారులు, సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధాకర్ నాయక్ సూచించారు. కాసిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. రోగు లకు మంచి వైద్యం అందించాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలలు, అన్ని గ్రామాల్లో ఫీవర్ సర్వే చేసేందుకు అవసరమైన సూచనలు చేశారు. వైద్యాధికారి డాక్టర్ రవి కిరణ్, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు

మందమర్రి, సెప్టెంబర్ 2 : పట్టణంలో వీధి కుక్కల బెడద నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. మార్కెట్ ఏరియాలో గల 14వ వార్డు చికెన్, మటన్ సెంటర్ లైన్లలో సంచరిస్తున్న 10 వీధి కుక్కలను సోమవారం బంధిం చారు. యానిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో మంచి ర్యాలలోని యానిమల్ కేర్ సెంటర్‌లో శస్త్ర చికిత్స చేయిస్తు న్నట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, ఇన్‌చార్జి జవాన్ నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

రెబ్బెన, సెప్టెంబర్ 2: తాండూర్ మండలం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవాజ్యోతి శర ణాలయంలో సోమవారం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వరలక్ష్మిదుర్గారావు దంపతులు, ట్రస్ట్ అధ్యక్షు రాలు శ్రీదేవి, నిర్వాహకులు స్వప్న, సగర, కృష్ణ, సరిత, పల్లె రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇది జీపీ కార్యాలయమే..!

అపరిశుభ్రంగా మారిన కోటపల్లి జీపీ కార్యాలయం

కోటపల్లి, సెప్టెంబర్ 2 : పారిశుధ్య నిర్వహణపై పది మందికి చెప్పే పంచా యతీ కార్యాలయం ముందే అపరిశుభ్ర వాతావరణం ఏర్పడింది. ఎంపీ డీవో, ఎంపీవో నిత్యం సందర్శించే కోటపల్లి జీపీ కార్యాలయ భవనం.. రోగా లకు మారింది. నిత్యం సిబ్బంది, అధికారులు తిరిగే ప్రాంతమే ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. జీపీ ట్రాక్టర్ కూడా పని చేయక నెలల తరబడే ఉంటున్నా అటు వైపు చూసే నాథుడే లేడని ఆరోపి స్తున్నారు. దీంతో గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే ఉంటున్నదని చెప్తున్నారు. జీపీ రెగ్యులర్ కార్యదర్శి లేకపోగా ఇటీవలే పంగిడిసోమారం కార్యదర్శికి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన కూడా ఇవేమీ పట్టనట్లు వ్యవహరి స్తుండడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా తయా రైందని ఆరోపిస్తున్నారు. ఇటీవల జీపీని డీపీవో వెంకటేశ్వరు సందర్శించి, పారిశుధ్య పాఠాలు బోధించి వెళ్లగా సొంత పంచాయతీ కార్యాలయం అప రిశుభ్రంగా ఉన్నా పట్టించుకోకపోవడం కొసమెరుపు. ఈ విషయమై ఎంపీవో ముల్కల్ల సత్యనారాయణ రెడ్డిని వివరణ కోరగా, జీపీ కార్యాలయ ఆవరణతో పాటు ట్రాక్టర్లను బాగు చేయిస్తామని చెప్పారు.

విద్యుత్‌కు అంతరాయం లేకుండా చర్యలు

స్తంభాలకు అల్లుకున్న చెట్ల తొలగింపును పరిశీలిస్తున్న ఏఈ ఇమ్రాన్

రెబ్బెన, సెప్టెంబర్ 2: మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని రెబ్బెన విద్యుత్ ఏఈ ఇమ్రాన్ పేర్కొన్నారు. మండ లంలోని గోలేటి ఎక్స్‌రోడ్ సమీపంలో గల హైటెన్షన్ లైన్ విద్యుత్ స్థంభానికి వివిధ రకాల చెట్లు అల్లుకోగా, సోమవారం తొలగింపు పనులు చేపట్టారు. దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమిస్తాం

రెబ్బెన, సెప్టెంబర్ 2 : బెల్లంపల్లి ఏరియాకు సంస్థ నిర్దేశించిన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సమష్టి కృషితో అధిగమిస్తామని ఏరియా జీఎం శ్రీని వాస్ స్పష్టం చేశారు. గోలేటి జీఎం కార్యాలయంలో సోమవారం విలేకరు సమావేశంలో ఆగస్టు నెలలో ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. ఏరియాలోని గనులు 2.40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను, 48 శాతంతో 1.15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 14.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 13.33 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. వర్షాలు అధికంగా కురుస్తుండడంతో ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు చెప్పారు. బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూజీఎం రాజమల్లు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బె హరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతిలు ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

ఘనంగా పాలాల పండుగ

జైనూర్ : జామినీ గ్రామంలో ఎద్దుకు నైవేద్యం తినిపిస్తున్న రైతు

తాండూర్/వాంకిడి/జన్నారం/వేమనప ల్లి/దహెగాం/నెన్నెల/కన్నెపల్లి/చింతలమానే పల్లి/సిర్పూర్(టీ)/చెన్నూర్‌టౌన్/మందమ్ర రూరల్/కౌటాల/కెరమెరి/జైనూర్/ ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్/దండేపల్లి/ సిర్పూర్(యు)/బెజ్జూర్, సెప్టెంబర్ 2 : జిల్లాలో సోమవారం పొలాల అమావాస్య పండుగను ప్రజలు, రైతులు ఘనంగా జరు పుకున్నారు. తెల్లవారు జామునే రైతులు తమ ఎడ్లకు శుభ్రంగా స్నానం చేయించారు. అనం తరం వాటిని పూలు, గజ్జెలు, వివిత వస్తువు లతో అందంగా అలంకరించారు. హను మాన్, పోచమ్మ ఆలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేయించారు. వాటికి నైవేద్యాలు సమ ర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. మంగళ హారతులు ఇచ్చి, ఎడ్ల కాళ్లు మొక్కి ఆశీ ర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత గ్రామాల్లో ఊరేగించారు. పాడిపంటలు బాగుండాలని, పశువులు ఆరోగ్యంగా ఉండాలని వేడుకు న్నారు. కాగా, పండుగకు వినియోగించే పాల ఆకులు, మక్క కంకులు, తదితర వస్తువుల కొనుగోళ్లతో మార్కెట్లలో ఉదయం సందడి నెలకొన్నది. వేమనపల్లిలోని విశ్వేశ్వర, జక్కె పల్లిలోని శివాలయం, జిల్లెడలోని మల్లికా ర్జున ఆలయం, కేతనపల్లిలోని శివాలయా లకు వెళ్లి పూజలు చేశారు. శ్రావణ మాసం చివరి రోజు కావడంతో భక్తులు ఆలయాల్లో పూజలు చేశారు. సిర్పూర్(టీ) మండల కేంద్రలంలోని గంగాయిగూడ, న్యూ కాలనీ, శివపూర్, షేక్ అహ్మద్ గూడ, పాతట్లగూడ, తదితర కాలనీలకు చెందిన రైతులు తమ ఎడ్లతో శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రదక్షి ణలు చేయించారు. మందమర్రి మండలం లోని ఆదిల్‌పేట్‌లో గల హనుమాన్ ఆల యంలో మొక్కులు